ప్రజాశక్తి
గురువారం 06 జూన్ 2024
5
కర్నూలు

వేలాడుతున్న తీగలను చూపుతున్న పిపిఎస్‌ఎస్ నాయకులు పుల్లారెడ్డి, తదితరులు

సున్నా నుంచి 12కు..

- భారీగా పెరిగిన టిడిపి కూటమి సీట్లు - కలిసొచ్చిన ప్రభుత్వ వ్యతిరేకత

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు, 14 అసెంబ్లీ స్థానాలు ఉండగా 2019 ఎన్నికల్లో అసలు ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవని టిడిపి 2024 ఎన్నికల్లో ఒక్కేసారి ఆ సంఖ్యను 12కు పెంచుకుంది. ఇందుకు పలు కారణాలు తోడ్పడ్డాయి. వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత కూడా అందుకు కలిసొచ్చింది...

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో టిడిపి కూటమి హవా కనపరచింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ స్థానాలు ఉండగా రెండు పార్లమెంట్ స్థానాలనూ టిడిపి కౌవశం చేసుకుంది. 11 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి అభ్యర్థులు, రెండు అసెంబ్లీ స్థానాల్లో వైసిపి అభ్యర్థులు, ఒక్క చోట బిజెపి అభ్యర్థి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలను, 14 అసెంబ్లీ స్థానాలనూ వైసిపి క్లీన్ స్వీప్ చేసింది. టిడిపి ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఈ ఎన్నికల్లో మాత్రం ఊహించని స్థాయిలో స్థానాలను దక్కించుకుంది. ఆళ్లగడ్డలో టిడిపి భూమా అఖిలప్రియ రెండో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎర్రచందనం అక్రమ దందా, ఇసుక, మట్టి దోపిడీ పెరిగిపోవడంతో పాటు వైసిపి నాయకుల దందాలు పెచ్చుమీరాయి. వాటిపై ఐదేళ్లుగా అఖిలప్రియ చేసిన పోరాటంతో ఆమెను విజయం వరించింది. బనగానపల్లె నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేపై అక్కడి ప్రజల్లో ఉన్న వ్యతిరేకత జనార్ధన్‌రెడ్డికి అనుకూలంగా మారింది. దీంతో ఆయన విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కంచుకోట డోన్ నియోజకవర్గంలోనూ టిడిపి జెండా ఎగురవేసింది. మంత్రి బుగ్గన రూ.3వేల కోట్లతో చేపట్టిన పనులు కూడా ఆయన గెలిచేలా చేయలేకపోయాయి. వైసిపి ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డికి కలిసొచ్చింది. శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి గెలుపొందారు. వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రజలకు సరిగ్గా అందుబాటులో లేకుండా ఉండటంతో పాటు స్థానిక ప్రజలను పట్టించుకోపోవడంతో ప్రజలు టిడిపి అభ్యర్థి వైపు మొగ్గుచూపారు. నందికొట్కూరులో టిడిపిలో బలమైన గ్రూపులైన మాండ్ర శివానంద రెడ్డి, గౌరు వెంకట రెడ్డి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గ్రూపులు కలిసి పనిచేయడం టిడిపి అభ్యర్థి గిత్త జయసూర్య గెలుపునకు కారణమైంది. దీనికి తోడు ఆ నియోజకవర్గంలో టిడిపికి ఉన్న పటిష్టమైన క్యాడర్ ఆయనకు కలిసొచ్చింది. పాణ్యంలో టిడిపి అభ్యర్థి గౌరు చరితరెడ్డి విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిపై భూకబ్జా ఆరోపణలు తీవ్రంగా ఉండటం, నాయకులు ప్రతి పనికీ కమీషన్లు వసూలు చేయడం వంటివి ప్రజల్లో కాటసానిపై వ్యతిరేకతను పెంచాయి. ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల్లో వ్యతిరేకత రావడం, టిడిపిలోని బైరెడ్డి, గౌరు గ్రూపులు కలిసి పనిచేయడం చరిత భారీ మెజార్టీతో గెలిచేందుకు కారణమైంది. నంద్యాలలో టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి కావడంతో పాటు మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి కావడం ఆయనకు కలిసొచ్చింది. దీంతో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఐదేళ్ల పాలనా కాలంలో నియోజకవర్గంలో ఇసుక, మట్టి దందాలు జరగడం, సండే ఎమ్మెల్యే అని శిల్పాకు పేరురావడం టిడిపి విజయానికి తోడ్పడింది. పత్తికొండలో వైసిపిపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత టిడిపి అభ్యర్థి కెఇ శ్యాం కుమార్ విజయానికి కారణమైంది. ఎమ్మిగనూరులో ఎక్కువగా ఉన్న చేనేతలు టిడిపికి సపోర్ట్ చేయడం, వైసిపిపై వ్యతిరేకత ఉండటంతో టిడిపి అభ్యర్థి డాక్టర్ బివి.జయనాగేశ్వరరెడ్డి విజయం సాధించారు. టిడిపి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు తాను స్వయంగా రూపొందించిన ఆరు గ్యారంటీలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో కర్నూలులో టిడిపి అభ్యర్థి టిజి భరత్ విజయం సాధించారు. యువకుడు, పారిశ్రామికవేత్తకు ఒకసారి అవకాశం ఇస్తే కర్నూలు అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతో భరత్‌కు కర్నూలు ప్రజలు పట్టం కట్టారు. కోడుమూరులో టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరిపై ప్రజల్లో సానుభూతి ఉండటం, వైసిపిపై ఉన్న వ్యతిరేకత దస్తగిరి విజయానికి తోడ్పడింది. కూటమి పొత్తులో



భాగంగా టిడిపి ఓట్లు, వైసిపి వ్యతిరేక ఓట్లతో ఆదోని బిజెపి అభ్యర్థి వాల్మీకి పార్థసారధి విజయం సాధించారు.

టిడిపి గాలిలోనూ వైసిపి విజయం

టిడిపి గాలి బీభత్సంగా ఉన్నా కూడా జిల్లాలోని ఆలూరు, మంత్రాలయంలో వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. చిప్పగిరిలో వైసిపి అభ్యర్థి బుసినే విరూపాక్షి ప్రచారంలో దూసుకుపోవడం, ప్రజలకు చేరువకాడంతో టిడిపి అభ్యర్థిపై గెలుపొందారు. మంత్రాలయంలో నాలుగో సారి వైసిపి అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి గెలుపొందారు. అక్కడ టిడిపి అభ్యర్థిని మార్చడంతో పాటు టిడిపితో గ్రూపులు ఉండటంతో అవి వైసిపి అభ్యర్థి గెలుపుకు తోడ్పడ్డాయి.

టిడిపిని గెలిపించిన జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు

టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎంపీ ఎమ్మెల్యే సీట్లను అధిక సంఖ్యలో గెలిపించినందుకు టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ సుధీర్ఘ కాలం తర్వాత ఉమ్మడి కర్నూలు జిల్లాలో టిడిపి అత్యధిక స్థానాలు అందించి గెలిపించినందుకు జిల్లాలోని ప్రజానికానికి, టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, కర్నూలు జిల్లా టిడిపి తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబును కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కర్నూలు తాజామాజీ సంజీవ కుమార్, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కర్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందార్ల సమాఖ్య చైర్మన్ ఎర్రసాని నాగేశ్వరరావుయాదవ్, డాక్టర్ కెవిఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ కెవి.సుబ్బారెడ్డి, జిల్లా టిడిపి కార్యాలయం కర్నూలులో పూల మాలలు వేసి శాలువాతో సన్మానించి కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం ముందు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవికుమార్, సోమిశెట్టి నవీన్, జె.తిరుపాల్ బాబు, అశోక్‌కుమార్, కురువపరమేష్, ఎల్లప్ప, షేక్‌ముంతాజ్, పి.హనుమంతరావు చౌదరి, డి.జేంస్, వై.నరసింహులు, సత్రం రామకృష్ణుడు, పేరపోగు రాజు, రామకృష్ణ, షేక్ష, కుంపటి క్రిష్ణ, బేత క్రిష్ణ, చిట్టాని అరుణ, కె.చంద్రకాంత్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపి ఆఫీసులో మాట్లాడుతున్న పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంకుమార్

కర్నూలు కార్పొరేషన్ టిడిపి కైవసం అవుతుంది

ఎమ్మెల్యే టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ త్వరలోనే టిడిపి కైవసం అవుతుందని కర్నూలు ఎమ్మెల్యే టిజి.భరత్ అన్నారు. నగరంలోని టిజి భరత్ కార్యాలయంలో 3వవార్డు కార్పొరేటర్ షాజహాన్ పర్వీన్, 6వ వార్డు కార్పొరేటర్ షేక్ నీలోఫర్, 13వ వార్డు కార్పొరేటర్ విజయలక్ష్మిలు వైసిపిని వీడి టిడిపిలో చేశారు. ఎమ్మెల్యే టిజి భరత్ వారికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే టిజి భరత్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎమ్మెల్యేగా తన నాయకత్వంలో పనిచేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని ఇప్పుడు కార్పొరేటర్లు గ్రహించారన్నారు. కర్నూలు అభివృద్ధి తనతోనే సాధ్యమన్నారు. అందుకే కార్పొరేటర్లు సైతం జైకొట్టి తమ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. వీరే కాకుండా టిడిపిలో చేరేందుకు పలువురు కార్పొరేటర్లు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే టిజి భరత్ తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ నిధులను సక్రమంగా వినియోగించి నగరాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతామన్నారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు క్రిష్ణ, ఖాదర్‌బాషా, హకీమ్, షేక్ నజీర్, తదితరులు ఉన్నారు.

టిజి.భరత్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరుతున్న వైసిపి కార్పొరేటర్

కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు

హమాలీ కార్మికులకు పొంచి ఉన్న ప్రమాదం -వెంటనే సరిచేయాలి: పిపిఎస్‌ఎస్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగర శివారు ప్రాంతాలలో 10-15 ఏళ్ల క్రితం నాటిన స్తంభాలకు వేసిన కరెంటు తీగలు సాగిపోయి కిందికి వేలాడుతున్నాయి. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని కార్మికులు, స్థానిక ప్రజలు భయపడుతున్నారని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, నగర నాయకులు ఎల్.నయూం అన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం బుధవారం హైదరాబాదు రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసేతర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న, మధ్య తరగతి వ్యాపార సంస్థలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో నిత్యం లాంగ్ లారీ, మినీ లారీలకు లోడింగ్ అన్ లోడింగ్ ఎక్కువగా జరుగుతూ ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో కరెంటు తీగలు ఉయ్యాల లాగా వేలాడుతూ లారీలకు రెండు అడుగుల దూరంలో మాత్రమే ఉందన్నారు. ఈకరెంటు తీగలవల్ల లోడింగ్ అన్ లోడింగ్ చేసే కార్మికులకు, ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. ఇంత ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నా సంబంధిత విద్యుత్ ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం బాధాకరమని అన్నారు. కిందికి వేలాడే కరెంటు తీగలను తక్కువ ఖర్చుతో సరి చేసే అవకాశంఉన్నది.

లోడింగ్ అన్‌లోడింగ్ హమాలి. కార్మికులకు, స్థానిక ప్రజలకు జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. వెంటనే సంబంధిత విద్యుత్ ఇంజనీర్లు స్పందించి కిందికి వేలాడుతున్న కరెంటు తీగలను సరిచేయాలని అధికారులను కోరారు. ఈ ప్రతినిధి బందంలో శ్రీనివాసులు, కన్నదేశాయ్,హుస్సేన్, యూనస్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలి

నేడు ప్రపంచ బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ దినోత్సవం

హిమటాలజిస్ట్ డాక్టర్ గణేష్ జై షేత్వార్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రతి ఒక్కరూ రక్త సంబంధిత వ్యాధులు బ్లడ్ క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ హేమటాలజిస్ట్ అంకాలజిస్ట్ బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ గణేష్, జై శెత్వాల్ అన్నారు. ప్రపంచ బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మెడికల్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గణేష్, జై శెత్వాల్ మాట్లాడారు. బ్లడ్ క్యాన్సర్ లో బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ చేయడం ద్వారా 80 నుంచి 90శాతం వరకు రోగులు కోరుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి సంవత్సరం గ్లోబల్ కమ్యూనిటీ ప్రపంచం బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రక్త స్టెమ్ సెల్ దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న వారిని చేరుకోవడానికి వారికి సహాయం చేయడానికి ఇతరులను ప్రేరేపించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనారోగ్యకరమైన ఎముక మజ్జను ఆరోగ్యకరమైన కణాలతో భర్తీ చేసే క్లినికల్ ప్రక్రియనే బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ అంటారు. లుకేమియా మైలోమ, లింఫోమా అనే మూడు రకాలు బ్లడ్ క్యాన్సర్లు ఉన్నాయని తెలిపారు.. చిన్నపాటి రక్త పరీక్ష ద్వారా బ్లడ్ క్యాన్సర్ అంశాన్ని తెలుసుకోవచ్చని వివరించారు. బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సను 1956లో డాక్టర్ ఈ డోనాల్డ్ థామస్ విజయవంతంగా చేశారని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో 500 పైగా బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్‌ను హైదరాబాద్ యశోద హాస్పిటల్స్‌లో నిర్వహించామని తెలిపారు. స్టెమ్ సెల్ దానం గురించి ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు అనేక వాస్తవ విషయాలను వివరిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో 144 సెక్షన్ ఎత్తివేత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో విధించిన 144 సెక్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డాక్టర్ జి.సృజన బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా అమల్లో ఉన్న 144 సెక్షన్ పూర్తిస్థాయిలో ఎత్తివేసినట్లు వెల్లడించారు.

పత్తికొండ ప్రజలకు రుణపడి ఉంటా

ఎమ్మెల్యే కెఇ. శ్యాంబాబు

ప్రజాశక్తి-పత్తికొండ

మే 13 జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పత్తికొండ నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మీ అందరికీ రుణపడి ఉంటానని పత్తికొండ ఎమ్మెల్యే కెఇ. శ్యాంబాబు పేర్కొన్నారు. బుధవారం పత్తికొండ పట్టణంలోని నాలుగు స్తంభాల కూడలి దగ్గర టిడిపి శ్రేణులు బాణా సంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. శ్యాంబాబు కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. పత్తికొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా ముందుకెళ్తానని అన్నారు. నా గెలుపు కోసం కృషి చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సోమలింగడు, బొంబాయి సుధాకర్, ఎలక్రికల్ క్రాంతి లింగన్న, యువ నాయకులు రవితేజ, ప్రకాష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మైపర్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని ఏ క్యాంపులోని మైపర్ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, ప్రతి ఒక్కరూ క్లాత్ బ్యాగులు వాడాలని పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ వెహికల్స్ ఉపయోగించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని వక్తలు తెలిపారు. ఈ సందర్భంగా ఎపి పొల్యూషన్ బోర్డ్ కర్నూలు శాఖ వారి సహకారంతో విద్యార్థులకు పర్యావరణం పైన వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. దీనికి గాను పొల్యూషన్ బోర్డు వారు విద్యార్థులకు మెమెంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా కళాశాల ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించాలని అది వారి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలను మైపర్ గ్రౌండ్‌లో నాటారు. ఈ మొక్కలను పెంచి వాటిని సక్రమంగా పెరిగే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులదేనని, ఈ కార్యక్రమం మొత్తం మైపర్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లాసతీష్, ప్రిన్సిపల్ డాక్టర్ జె.రవి కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ , ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కాసర్ల సురేష్, డీనాఫ్ అకాడమిక్స్ డాక్టర్ రాజ్ కుమార్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న విద్యార్థులు

నీట్ లో నారాయణ ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జాతీయస్థాయిలో నీట్ పరీక్ష ఫలితాలలో కర్నూలు జిల్లాకు చెందిన నారాయణ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల డిజిఎం టి. గోవర్ధన్ రెడ్డి, డీన్లు ఆంజనేయ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, ప్రిపల్స్ కె. హవీల ప్రసాద్, టి.కౌసల్య, బుధవారం వెల్లడించారు. నారాయణ కళాశాల నుండి టి. ఫణిధర్ రెడ్డి 700 మార్కులు, పి.మహమ్మద్ ఇర్ఫాన్ 685 మార్కులు, జి. తేజస్ సాయి 672 మార్కులు, కె. తన్మయి 670 మార్కులు, జి.జీవన్ కుమార్ రెడ్డి 661 మార్కులు, షేక్ మహమ్మద్ సైఫ్ రోషన్ 658 మార్కులు, కె. ఐశ్వర్యవర్మ 656 మార్కులు, ఎన్.భావికారెడ్డి 653 మార్కులు, ఎస్. సుమయ 651 మార్కులు , ఇలాంటి మార్కులు మరి ఎన్నో సాధించారన్నారు. 700 మార్కులు అపైన ఒక్కరు, 650 మార్కుల పైన 9 మంది, 600 మార్కులపైన 32 మంది, 550 మార్కుల పైన 85 మంది, 500 మార్కులపైన 124 మంది, 450 మార్కులపైన 181 మంది, 400 మార్కులపైన 242 మంది విద్యార్థులు సాధించారన్యాయం..అత్యున్నత ప్రతిభ కనబరచిన విద్యార్థులను సన్మానించారు.

నీట్‌లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులతో నాయణ కళాశాల డీన్స్, అధ్యాపకులు

నీట్ ఫలితాలలో శ్రీ చైతన్య విజయకేతనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నిన్న విడుదలైన నీట్ -2024 పరీక్షా ఫలితాలలో కర్నూలు శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి మంచి ర్యాంకులు సాధించారని కళాశాలల ఎజిఎం మురళీకృష్ణ తెలిపారు. తమ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో 720 మార్కులకు గాను డి.దక్షిత 672, జి.రఘువర్ధన్ రెడ్డి 665, డి.దాక్షాయని 661, ఎ.హారికాబాయి658, సి.విష్ణువర్ధన్654, వి.హేమంత్రెడ్డి 650, జి.సాయితేజ 650, జి.అరవింద్ ప్రసాద్ 645, ఎస్‌కెఎండి. అఫన్ సులైఖ్‌ఖాన్ 630, పి.ఇమామ్ ఖాసీంబీ 625, ఎస్.సుమయ్యా తేహసీన్ 621, పి.మైత్రి రెడ్డి 612 లాంటి ఎన్నో ఉత్తమమైన మార్కులు సాధించారని, కళాశాలలో జరిగిన అభినందన సభలో తెలిపారు. ఈ మార్కులు సాధించిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కళాశాలల ఎజిఎం మురళీకష్ణ, డీన్స్ సరళ, బాలాజీ అభినందించారు. ఈ సందర్భంగా ఎజిఎం మురళీకృష్ణ, తమ విద్యార్థులు అన్ని కేటగిరీలలో కలిపి 97 మంది విద్యార్థులకు పైగా వివిధ మెడికల్ కళాశాలలో సీట్లు సాధించగలరని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. మాసంస్థ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించారని తెలిపారు.

శ్రీచైతన్యలో ఫలితాలు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటిన కురువలు

ప్రజాశక్తి-కర్నూలు జిల్లాపరిషత్

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాలో కురువల జనాభాను గుర్తించి కర్నూలు టిడిపి పార్లమెంట్ అభ్యర్థిగా బస్తీపాడు నాగరాజుకు అవకాశం ఇచ్చినందుకు చంద్రబాబుకు జిల్లా కురువ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, గెలిపించిన జిల్లా లోని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులందరికి జిల్లా కురువ సంఘం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని కురువ సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రంగస్వామి మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో కురువల సత్తా చాటామని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు ఎంపీ బస్తిపాడు నాగరాజుకు పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి ఎంకె.రంగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, పెద్దపాడు ధనుంజయ, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఎ.అనిత, బిసి.తిరుపాలు, పెద్దపాడు పుల్లన్న, కోశాధికారి కెసి నాగన్న, నగర అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఎంపి బస్తిపాటి నాగరాజును సన్మానిస్తున్న కురువ సంఘం నాయకులు

గజమాలతో సన్మానిస్తున్న తడకనపల్లి సర్పంచి షహరాబి, తదితరులు

గౌరు దంపతులకు అభినందన వెల్లువ

శాలువా గజ మాలలు పూల బొకేలతో ఘనసన్మానం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

భారీ మెజారిటీతో గెలుపొందిన కూటమి పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితరెడ్డికి నియోజకవర్గ స్థాయి నేతలు, నాయకులు అధికారులు శాలువా పూల బొకేలతో సత్కరించి స్వీట్లు పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాణ్యం నియోజకవర్గం కూటమి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన గౌరు చరిత రెడ్డినినియోజకవర్గ స్థాయిలోని టిడిపి,బిజెపి, జనసేన, పార్టీల నాయకులు కార్యకర్తలు గౌరు అభిమానులు భారీ ఎత్తున తరలి వచ్చి గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులను, యువనాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, భారీ గజ మాలలతో, పూల బొకేలు, స్వీట్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

కోట్లకు గూడూరు నేతల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గూడూరు

మాజీ కేంద్ర మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి డోన్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో బుధవారం గూడూరు టిడిపి నేతలు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నేతలు, కోట్ల వర్గీయులు తెలుగు యువత కర్నూలు పార్లమెంట్ కార్యదర్శి చరణ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు గుడిపాడు ఆర్. చంద్ర రెడ్డి గూడూరు మండల టిడిపి అధ్యక్షులు ఎల్.సుధాకర్ రెడ్డి, కేడీసీసీ మాజీ డైరెక్టర్ రాజా రెడ్డి, నీటి సంఘం మాజీ అధ్యక్షులు చెట్టు కింద మద్దిలేటి, వాల్మీకి సంఘం అధ్యక్షులు సంఘాల మధు రైతు సంఘం కార్యదర్శి రేవుల గోవిందు, తెలుగు యువత ఉపాధ్యక్షులు వై నాగరాజు, వసంత తదితరులు ముందుగా గూడూరు బస్టాండ్‌కు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ ఆవరణంలో బాణాసంచా కాల్చి స్వీట్లు స్వీట్లు పంచి టిడిపి అధికారంలోకి రావడం పట్ల హర్షాన్ని వ్యక్తపరిచారు. బస్టాండ్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇప్పుడు నిజమైన రాజ్యాంగం వచ్చిందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అనంతరం డోన్‌కు వెళ్లి కోట్ల జయసుర్య ప్రకాశ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమిని అధికారంలోకి తీసుకువచ్చిన కార్యకర్తలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

కోట్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

తాగునీటి సమస్య పరిష్కరించండి

ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

ప్రజాశక్తి -హోళగుంద

తాగునీటి సమస్య పరిష్కరించాలని కుమ్మరి వీధికి చెందిన మహిళలు బుధవారం కాలి బిందెలతో మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రాజశేఖర్, సర్పంచి తనయుడు పంపపతి ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకాలనీకి వచ్చే పైపులైన్ లీకేజ్ సమస్య ఉందని, అంతేకాకుండా ఎగువ కాలనీలలో మోటర్లు పెట్టడం వల్ల సక్రమంగా తాగు నీరు అందడం లేదన్నారు. నెలకోసారి మాత్రమే వస్తాయి అవి కూడా రెండు బిందెలు కూడా దొరకవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర కాలనీలకు వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని, ప్రస్తుతం ఎస్ఎస్ ట్యాంకులో నీరు సమద్ధిగా ఉన్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాగునీరు అందడం లేదని మండిపడ్డారు. మా కాలనీకి తాగునీటి సమస్య ఉందని చాలాసార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాత్రి పగలనక నీటి కోసం కాపలా కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా మా సమస్యను పరిష్కరించకపోతే మరికొంతమంది మహిళలతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, సర్పంచి తనయుడు పంపపతి కలగజేసుకొని త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు వెను తిరిగారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ఖాళీ బిందెలతో మహిళల నిరసన

కౌతాళంలో భారీ వర్షం

- ఇళ్లలోకి చేరిన నీరు

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం మండలంలో బుధవారం భారీ వర్షం కురిసింది. ఒకవైపు ఉరుములు మెరుపులు మరోవైపు గాలి వానతో ఉక్కిరి బిక్కిరి చేసింది. రెండు గంటల పాటు కురిసిన వర్షానికి కౌతాళంలో లోతట్టు ప్రాంతమైన వైయస్సార్ నగర్ లో వర్షపు నీరు భారీగా ప్రవహించింది. కొంతమంది ఇళ్లలో వర్షపు నీరు చేరడంతో భయం బ్రాంతులకు గురయ్యారు. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతన్నలకు ఖరీఫ్ సీజన్ సాగుకు ఈ వర్షం స్వాగతం పలికింది. వ్యవసాయానికి అవసరమైన పూర్తి స్థాయిలో వర్షం రావడంతో రైతులు విత్తనాల కొనుగోలుకు పరుగులు తీస్తున్నారు.

ఎమ్మెల్యే బివికి అభినందనల వెల్లువ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి బారి మెజార్టీతో గెలుపొందిన బివి జయనాగేశ్వర్ రెడ్డిని టిడిపి శ్రేణులు పూల దండలతో ముంచెత్తారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో బివి జయ నాగేశ్వర రెడ్డికి పార్టీ శ్రేణులు శాలువ కప్పి బోకేలు అందించి పూలమాలల వేసి అభినందనలు తెలిపారు. గ్రామాల నుంచి నివాసం వద్ద ఒక్కసారిగా పోటెత్తడంతో ఒక పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బివి జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారీగా పార్టీ శ్రేణులు కదిలి వచ్చి తనపై ఇంత అనురాగం, ఆప్యాయతను కుమ్మరించి తనను సత్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తన ఘన విజయానికి తోడ్పాటు అందించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ధైర్యంగా ఉండండి..అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-ఆదోని రూరల్

వైసిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ధైర్యంగా ఉండాలని, వారికి తాను అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం తన స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు చాలా ఆశ్చర్యాన్ని కలిగించాయని అన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం వినూత్న పద్ధతిలో ప్రజలకు సంక్షేమాన్ని అందించిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజాభ్యుదయానికి అనువైన మార్పులను అన్ని రంగాల్లోనూ తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఓటమికి గల కారణాలు విశ్లేషించుకుంటామన్నారు. వైఎస్ జగన్ ప్రకటించినట్లు ఆధారాలు లేని మోసం ఏమైనా జరిగిందా..అనే అంశాన్ని రానున్న రోజుల్లో విశ్లేషిస్తామన్నారు. ఏది ఏమైనా కూటమి నాయకులు చంద్రబాబునాయుడు, నరేంద్ర మోదీ, పవన్‌కల్యాణ్ మోసపు ట్రాప్‌లో ప్రజలు పడ్డారనేది స్పష్టమవుతోందన్నారు. మోసానికి తాత్కాలిక విజయం మాత్రమే ఉంటుందని, అబద్ధం ఎప్పుడూ గెలవదని, నిజానిదే అంతిమ విజయమని స్పష్టంచేశారు. 40 శాతం మంది ప్రజలు తమకు అండగా ఉన్నారని, వారి సంక్షేమాన్ని, వారి బాగోగులను చూసుకునే బాధ్యత తమ పార్టీపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్, వైసీపీ సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, కామాక్షి, తిమ్మప్ప మాజీ జెడ్పిటిసి ఆనంద్, సందీప్ రెడ్డి, సన్నీ పాల్గొన్నారు.

ఆదోనిలో తన నివాసంలో నాయకులతో మాట్లాడుతున్న సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను

- అందరిలో ఒక్కడిగా ఉంటా :- ఎమ్మెల్యే పార్థసారథి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో భూకబ్జాలు అసాంఘిక కార్యకలాపాలు దౌర్జన్యాలతో ప్రజలు విసిగి చెందిన రాజకీయ మార్పు కోసమే తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరిలో ఒక్కడిగా ఉంటానని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు బుధవారం ఆదోని జనసేన కార్యాలయంలో ఆ పార్టీ ఇన్చార్జి మల్లప్పతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిక్కెట్ పొందిన 28 రోజుల్లోనే ఆదోని ప్రజలకు చేరువ అయ్యానన్నారు. తన వ్యక్తిత్వాన్ని నమ్మి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. దేశ రాజకీయాలలో తనకుండే రాజకీయ పరపతిని ఉపయోగించి ఆదోనిలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. సాగు తాగునీరు కొరత లేకుండా అధికారులను మేధావులను సంప్రదించి అందుబాటులోకి వచ్చేలా చూస్తానన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దౌర్జన్యాలు, రౌడీయిజం, కబ్జాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోనని, అలాంటి వారిని గుర్తించి పోలీస్ కేసు నమోదు చేయిస్తానన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదించి న్యాయం పొందాలన్నారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. నాయకులు నాగరాజు గౌడ్, రేణు వర్మ, రాజశేఖర్, చంద్రశేఖర్, జయరాం, తరుణ్, వెంకటేష్, తాహేర్ వలి, సాయి, ఉషా రాజు, శ్రీనివాసులు ఉన్నారు.

ఆదోనిలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

- ఆలూరు ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

. ఆలూరు నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, అవ్వ తాతలకు, తనకు అండగా నిలబడి సహకారం అందించినందుకు అందరికీ కూడా ఎంతో రుణపడి ఉంటానని వైసిపి ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి తెలిపారు. బుధవారం చిప్పగిరిలోని తన స్వగృహంలో నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆయనను పులదండ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా కూడా ఎంతో మమకారంతో ఆదరాభిమానాలతో దీవించినందువల్లే ఈ రోజున గెలుపొందానని అన్నారు. అందరి సహకారం ఎప్పటికీ మరువనన్నారు. అండగా ఉంటానని, ఏ సమస్య ఉన్నా తన దగ్గరకు వస్తే పరిష్కరించే దానికి తన సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. ఏ ఒక్క వైసీపీ కార్యకర్త కూడా అధైర్య పడవద్దని, ఎల్లవేళలా అండగా మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఉన్నంత వరకు ఆయన ఆశయాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభిమానులు కార్యకర్తలతో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డికి శుభాకాక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

తిక్కారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-మంత్రాలయం

టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డికి టిడిపి శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలోని ఆయన స్వగృహంలో నియోజకవర్గంలోని గ్రామాల నాయకులు తిక్కారెడ్డిని కలుసుకొని శాలువలతో పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చిలుకలడోణ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఎల్లారెడ్డికి కూడా ఆ గ్రామ నాయకులు శాలువతో పూల మాల వేసి సన్మానించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో నాలుగు టిడిపి ఒక బిజెపి ఎమ్మెల్యే స్థానాల్లో గెలిచారని, మిగిలిన రెండు స్థానాల్లో కూడా స్వల్ప మెజార్టీతో వైసిపి ఎమ్మెల్యేలు గెలిచారని పేర్కొన్నారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామ్యంతో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారని తెలిపారు.

టెంకాయలు కొడుతున్న టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్

101 టెంకాయలు కొట్టిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-నందవరం

ఎమ్మిగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బివి.జయ నాగేశ్వర రెడ్డి అత్యధికంగా 15వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు నందవరం గ్రామంలోని శ్రీ మాతా బంగారంలో దేవాలయం వద్ద టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవస్వామి దేశాయ్, టిడిపి కార్యకర్తలతో కలిసి 101 టెంకాయలు కొట్టారు. ప్రజలందరి ఆశీస్సులతో రెండోసారి ఎమ్మెల్యే గెలుపొందారని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందంటే అది కేవలం బివి.జయ నాగేశ్వర రెడ్డి చొరవే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దరాముడు, షరీఫ్ నల్లంగు మల్లయ్య గౌడ్, మోహన్, ఈరన్న, నరసింహులు, మల్లప్ప, వలి, నజీర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా: వీరభద్ర గౌడ్

ప్రజాశక్తి-ఆలూరు

జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తానని టిడిపి కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని టిడిపి ఇన్‌ఛార్జి వీరభద్ర గౌడ్ సూచించారు. బుధవారం ఆలూరు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తనను ఆదరించి ఓట్లు వేసిన ప్రతి కార్యకర్తకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో గెలుపుకోసం ప్రయత్నించిన స్వల్ప మెజార్టీతో ఓటమి పాలవడం జరిగిందన్నారు. అయినా కార్యకర్తలు ఎవరు నిరాశకు గురి కావొద్దన్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చంద్రబాబు నాయుడు సిఎంగా ఈనెల 9న ప్రమాణ స్వీకారం చేస్తుండటం ఆనందంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేచ్చేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానన్నారు. ఆలూరు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. పెండింగులో ఉన్న వేదవతి నగర డోన ప్రాజెక్టులను పూర్తి చేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కనివిని ఎరగని రీతిలో ప్రజలు జగన్ పాలనకు చరమగీతం పాడారని అన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన టిడిపి ఎమ్మెల్యేలకు ఆయన అభినందనలు తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు రాం నాథ్ యాదవ్, అశోక్,తిమ్మయ్య, బంగారు పట్టేల్ యాదవ్, రాము యాదవ్, నరసప్ప, నారాయణ, చంద్ర శేఖర్, నెట్టప్ప, కొమ్ము రామాంజినేయులు, ముద్దురంగ, ప్రహ్లాద్ రెడ్డి, సుధాకర్,మసాలా జగన్ ,రమేష్, బిజెపి నాయకులు బసవ రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జి వీరభద్రగౌడ్

కూటమి గెలుపు అభివృద్ధికి మలుపు : టిడిపి

బెట్టింగ్ కాసిన మాజీ జెడ్పిటిసి మంగమ్మపై ఆగ్రహం

ప్రజాశక్తి- కోసిగి

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి 164 సీట్లలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అఖండ విజయం సాధించడం ఎంతో హర్షించదగ్గ విషయమని టిడిపి కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, మండల కన్వీనర్ జ్ఞానేశ్, చింతలాగేని నరసారెడ్డిలు అన్నారు. వైసిపి మాజీ జెడ్పిటిసి వంట ఏజెన్సీ నిర్వాహకురాలు పిల్లల కడుపు కొట్టి డబ్బులు సంపాదించి మధ్యాహ్న భోజనం సరిగా ఉండకుండా బడి పిల్లలను ఆకలితో కడుపు కాల్చి ఈరోజు వైసిపి గెలుస్తుందని గతంలో రూ.కోటి ,ఇప్పుడు రూ.20 లక్షలు బెట్టింగ్ కాయడం ఈ డబ్బు ఎక్కడ నుంచి వచ్చిందని మంగమ్మపై ముత్తు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత డబ్బు నీకు ఏ విధంగా వచ్చిందో మరికొన్ని రోజుల్లో పూర్తిగా అధికారుల సమక్షంలోనే విచారణ చేపట్టి నీ బెట్టింగ్ కథ బహిర్గతం చేస్తామన్నారు. రాష్ట్రమంతా కూటమి గాలి వీచినా మంత్రాలయం నియోజకవర్గంలో మాత్రం కూటమి అభ్యర్థికి కొన్ని వర్గాల వారు మోసం చేయడం వల్లే రాఘవేంద్రరెడ్డి ఓడిపోయారన్నారు. అయినా కూడా మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తామనిఅన్నారు. వైసిపి నిరంకుశ పాలనలో ప్రజలు విసిగెత్తిపోవడంతోనే కూటమికి రాష్ట్రంలో ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. త్వరలోనే టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుని నారా లోకేష్‌ను కలిసి మంత్రాలయం నియోజకవర్గంలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన విషయాలను కలిసి వెల్లడిస్తామన్నారు. కూటమి గెలుపు కోసిగి అభివృద్ధి కోసమని, కోసిగి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. టిడిపికి ఓటేసిన కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.కోసిగి తేరుబజారు మైదానంలో కేక్ కట్ చేసి కూటమి విజయంపై సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలేం వీరేష్, అయ్యన్న, వీరయ్య, శీను, నరసింహులు, గణపతి, నాగరాజు, శివన్న తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న టిడిపి కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ప్రజల తీర్పును గౌరవిస్తాను -టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన్ను కలిసి శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించి రికార్డు సృష్టించారని, కొన్ని పొరపాట్ల వల్ల తాను ఓటమి చెందానని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని భావించిన ఓటర్లు జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా జనసేన నేత పవన్ కళ్యాణ్ ఎన్డీఏతో కలిసి రాష్ట్ర అభివృద్ధికి కషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తిరిగి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా మళ్లీ బరిలో నిలిచి గెలిచితీరుతానని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి బి.లక్ష్మన్న, టిడిపి నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే స్థాయి నుండి పరిష్కరించే స్థాయికి -తెర్నేకల్ వెంకప్ప

ప్రజాశక్తి-ఆలూరు

రాష్ట్రంలో జన సేన ప్రశ్నించే స్థాయి నుండి పరిష్కరించే స్థాయికి చేర్చిన జన సైనికులకు, కూటమి కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆలూరు చెక్ పోస్టులో జన సైనికుల మధ్య కేక్ కట్ చేసి బాన సంచాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకప్ప మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమిలో జనసేనకు 20 ఎమ్మెల్యే సీట్లకు,రెండు ఎంపి సీట్లకు క్లీన్ స్వీప్ చేసి రికార్డు సృష్టించడంతో జన సైనికులలో నూతన ఉత్తేజం నింపినందుకు రాష్ట్ర ప్రజలందరికీ కృత్ణతలు తెలిపారు. నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి గెలుపు కోసం పోరాడి ఓడిన నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జన సైనికులు పాల్గొన్నారు.